RNI: TELTEL12215

https://youtube.com/@UstudioTV

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

WANTED

ప్రభాత సూర్యుడు

www.prabhathasuryudu.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాదరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

prabhathasuryudueditor@gmail.com

https://youtube.com/@UstudioTV

94940 54338

RANGAREDDY, EDITION : 01, VOLUME :166 EDITOR: CHERUKU UPENDAR, DATE : TUESDAY 31 OCTOBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 166 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : మంగళవారం 31 అక్టోబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

# స్పీకర్ చర్యలకు సుప్రీం డెడ్‌లైన్

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం అజిత్ పవార్ వర్గాలకు వ్యతిరేకంగా దాఖలైన అనర్హత వేటు పిటిషన్‌లపై చర్యలకు సుప్రీంకోర్టు సోమవారం డెడ్‌లైన్ విధిం చింది. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ ( ఫిరాయింపుల నిరోధక చట్టం) కింద దాఖలైన శివసేన వర్గం పిటిషన్‌పై డిసెంబర్ 31లోపు నిర్ణయం తీసుకోవాలని మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్‌ను ఆదేశించింది. అలాగే ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ వర్గంపై ఎన్‌సిపి దాఖలు చేసిన పిటిషన్‌లపై 2024, జనవరి 31లోగా చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. పదవ షెడ్యూల్ గౌరవం

మిగతా 2లో





## నేడు 'మేరా యువ భారత్' ప్రారంభం

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

దేశాభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసేందుకోసం ఈ నెల 31న 'మేరా యువ భారత్' వేదిక పేరిట స్వతంత్ర సంస్థను ప్రారంభించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ఆదివారం మన్ కీ బాత్ 106వ ఎపిషోడ్‌లో ఆయన మాట్లాడారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిం చేందుకు 'మేరా యువ భారత్' అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ నెల పండగ సీజన్‌లో దేశవ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో ఖాదీ దుస్తులు, స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేశారని ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 'లోకల్ ఫర్ వోకల్' నినాదానికి ఇది ఎంతో

మిగతా 2లో

# కాంగ్రెస్ గెలిస్తే.. దళారుల రాజ్యం

### జుక్కల్ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్



జుక్కల్- ప్రభాత సూర్యుడు

2004లోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు తెలంగాణ ఇస్తే ఇప్పటికంటే మరింతగా అభివృద్ధి చెంది ఉండేవారమని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. జుక్కల్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసం గించారు. ఎన్నికల్లో విచక్షణతో ఓటు వేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఎవరెవరో ఏదేదో చెబుతారని, వారి మాటలు వినవద్దన్నారు. మీపక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్రల్లో రైతుల పరిస్థితి చూస్తున్నారన్నారు. ఈ రెండు రాష్ట్రాలు మీకు దగ్గరే ఉన్నాయన్నారు. పక్కనే కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 24 గంటల విద్యుత్ ఇవ్వడం లేదని, కానీ మనం తెలంగాణలో ఇస్తున్నామన్నారు.మహారాష్ట్ర మనకంటే పెద్ద రాష్ట్రం. ఆర్థికంగా మెరుగ్గా ఉన్న అనేక నగరాలు మహారాష్ట్రలో ఉన్నాయి. అయినప్పటికీ అక్కడ ఇప్పటికి రైతుల ఆత్మహత్యలు ఆగడం లేదు. మహారాష్ట్ర, కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత హామీలు ఇస్తుందే తప్ప వాటిని అమలు చేసే విధానం లేదు. రైతుబంధు పేరుతో ప్రజల డబ్బు వృథా

మిగతా 2లో



## రూ.500 గ్యాస్ రాయితీ, స్వయం సహాయక బృందాల రుణ మాఫీ

### - ప్రియాంక వరాల జల్లు

రాయ్‌పూర్ - ప్రభాత సూర్యుడు

ఛత్తీస్‌గఢ్‌లో తిరిగి అధికారం చేపట్టేందుకు కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది. సోమవారం ఖైరాఘర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జల్‌బంధాలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలపై వరాల జల్లు కురిపించారు. స్వయం సహాయక బృందాలకు (ఎస్‌జిహెచ్) సాక్షమ్ యోజన కింద రుణమాఫీచేస్తామని ప్రకటించారు. మహిళల కోసం మహతారీ న్యారు యోజన కింద వంట గ్యాస్ సిలిండర్‌లపై రూ. 500 రాయితీ ఇస్తామని అన్నారు. మరో అడుగు


మిగతా 2లో

## చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై నేడు తీర్పు

### ఇరుపక్షాల వాదనలు పూర్తి


హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమ వారం వాదనలు ముగిశాయి. దీనిపై మంగళ వారం ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు ప్రకటించారు. మధ్యంతర బెయిల్ కోసం దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌పై వెలు వరించే ఆదేశాలకు అనుగుణంగా ప్రధాన బెయిల్ పిటిషన్‌పై విచారణ ఉంటుందని స్పష్టం చేశారు. తన కంటికి శస్త్ర చికిత్స చేయించుకోవాల్సి వుందని, మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలనే అనుబంధ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సిఐడి అధికారులు చంద్రబాబు వైద్య నివేదికలను నివేదించింది. సిఐడి తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకానంద.. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబుకు




నిర్వహించిన వైద్య పరీక్షల నివేదికలను అందజేశారు. రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, దమ్మాలపాటి శ్రీనివాస్ వాదించారు. ప్రధాన బెయిలు పిటిషన్ తరఫున వాదనలు వినిపించారు. సిఐడి తరఫున అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ప్రతివాదన చేస్తూ.. ప్రధాన బెయిల్

మిగతా 2లో



## ఎంపీ దాడి ఘటనపై విచారణకై డీజీపీకి ఆదేశాలు

### గవర్నర్ తమిళిసై

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన కత్తి దాడి ఘటనపై గవర్నర్ తమిళిసై స్పందించారు. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభాకర్ రెడ్డి త్వరగా కొలుకోవాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు. "ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య ప్రక్రియకే

మిగతా 2లో



## రైలు ప్రమాదంలో 13 మంది దుర్మరణం

విజయనగరం - ప్రభాత సూర్యుడు

విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కంటకాపల్లి సమీపాన ఆదివారం జరిగిన రైలు ప్రమాదంలో మొత్తం మృతుల సంఖ్య 13కు చేరింది. గాయపడిన వారు సుమారు 39 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. వీరిలో విజయనగరంలో 25 మంది, విశాఖలో 14 మంది చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. స్వల్పంగా గాయపడిన వారిని ప్రథమ చికిత్స చేసి ఇళ్లకు పంపించారు. కంటకాపల్లి అల మండ మధ్య రైల్వే ట్రాక్‌పై ఆగి ఉన్న విశాఖా పలాస పాసింజర్ రైలును, ఆ వెనుక వస్తున్న విశాఖారాయగడ పాసింజర్ రైలు ఢకొన్న విషయం తెలిసిందే.

మిగతా 2లో

# నేడు 'మేరా యువ భారత్' ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

దేశంలోని యువతీయువకులు MY Bharat. Gov.inలో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. 'అక్టోబరు 31న దేశంలో అతిపెద్ద సంస్థను ప్రారంభించబోతున్నాం. దాని పేరు మై యంగ్ ఇండియా, మేరా యువ భారత్. దేశాభివద్ధి కోసం నిర్వహించే కార్యక్రమాల్లో యువత కీలక పాత్ర పోషించేందుకు ఈ వేదిక అవకాశాలను కల్పిస్తుంది. యువశక్తిని ఏకీకతం చేయడానికి ఇదో వినూత్న ప్రయత్నం' అని ప్రధాని తెలిపారు.

### చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై

# నేడు తీర్పు

(మొదటిపేజీ తరువాయి)

వాదనలకు గడువు కావాలని కోరారు. ఇందుకు అనుమతించిన హైకోర్టు.. మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై వాదనలు వినిపించాలని కోరింది. దీంతో మధ్యాహ్నం అదనపు ఎజి వాదించారు. కంటికి కాటరాక్ట్ ఆపరేషన్ అత్యవసరం కాదన్నారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. వాదనల తర్వాత మధ్యంతర బెయిల్‌పై తీర్పును మంగళవారం వెలువరిస్తామని హైకోర్టు రిజర్వు చేసింది.

### స్పీకర్ చర్యలకు

# సుప్రీం డెడ్‌లైన్

(మొదటిపేజీ తరువాయి)

కాపాడాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మరియు ఇతర ఎమ్మెల్యేలపై ఫిరాయింపుల చట్టం కింద అసెంబ్లీ స్పీకర్ చర్యలు చేపట్టడంలో జాప్యంపై ఈ నెల 13న సుప్రీం కోర్టు నార్వేకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. విచారణను మరింత పొడిగించకుండా వచ్చే ఎన్నికల్లోగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. అవసరమైన చర్యల కోసం టైమ్‌లైన్‌ను సమర్పించేందుకు ఆ సమయంలో స్పీకర్ నార్వేకర్‌కు వారం రోజుల గడువు కూడా ఇచ్చింది.

## ఎంపీ దాడి ఘటనపై విచారణకై డీజీపీకి ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాదకరం. ఎన్నికల సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, ప్రచారం చేసే సమయంలో వారి భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలి. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం శాంతియుత వాతావరణాన్ని ఉండేలా చూడటం చాలా అవసరం" అని గవర్నర్ పేర్కొన్నారు.

## రూ.500 గ్యాస్ రాయితీ, స్వయం సహాయక బృందాల రుణ మాఫీ

(మొదటిపేజీ తరువాయి)

ముందుకు వేసి, తమ పార్టీ అధికారంలోకి వస్తే రోడ్డు ప్రమాద బాధితులకు ముఖ్యమంత్రి ప్రత్యేక వైద్య సహాయం పథకం కింద ఉచిత వైద్య చికిత్సనందిస్తామని అన్నారు. అకస్మాత్తుగా జరిగే ఇతర ప్రమాద బాధితులకు ఉచిత వైద్యం అందుతుందని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తునందిస్తామని చెప్పారు. 6,000కు పైగా ప్రభుత్వ హయ్యర్ మరియు హైస్కూల్స్‌ను స్వామి ఆత్మానంద్ ఇంగ్లీష్ మరియు హిందీ మీడియం స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. 'తివారా' ( చిక్కుడు తరహా మొక్క) ను రైతుల నుండి కనీస ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. మీ సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసే పార్టీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మతం పేరుతో మిమ్మల్ని పక్కదారి పట్టించే వారికి ఓటు వేసి మీ జీవితాల్లో సమస్యలను తెచ్చుకుంటారా అంటూ పరోక్షంగా బిజెపి పార్టీపై నిప్పులు చెరిగారు.

## లండన్‌కు చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ ఆహ్వానం మేరకు తెలంగాణ మోడల్ పై కీలకోపన్యాసం చేయడానికి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం నాడు లండన్ చేరుకున్నారు. లండన్ విమానాశ్రయంలో కల్వకుంట్ల కవితకు ఎన్నారైలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారత కాలమానం ప్రకారం ఈ రోజు రాత్రి 11.30 గంటలకు ఆక్స్ ఫోర్డ్ యూనివర్సిటీలో "ఎక్స్ ప్లోరింగ్ ఇన్ క్లూసివ్ డెవలప్మెంట్: ద తెలంగాణ మోడల్" అనే అంశంపై కవిత ప్రసంగించనున్నారు. కీలక రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన గణనీయమైన పురోగతిపై ప్రజెంటేషన్ ఇస్తారు. వ్యవసాయం, విద్యుత్తు, విద్య, వైద్యం, తాగునీరు తదితర అంశాలపై తెలంగాణ సాధించిన ప్రగతిని అంతర్జాతీయ వేదికపై ఆవిష్కరించనున్నారు.

# రైలు ప్రమాదంలో 13 మంది దుర్మరణం

(మొదటిపేజీ తరువాయి)

పట్టాలు తప్పిన వీటి బోగీలు పక్క ట్రాక్‌పై ఉన్న గూడ్సు రైలు బోగీలపైకి దూసుకెళ్లడంతో పట్టాలు పైకిలేచాయి. ఈ ప్రమాదంలో తొలిరోజే పది మంది మృతదేహాలను బయటకు తీసిన సహాయక బృందాలు, సోమవారం మరో మూడు మృతదేహాలు బయటపడ్డాయి. దీంతో, మృతుల సంఖ్య 13కు చేరింది. ఛిద్రమైన రైలు భోగీలను కట్ చేసి రాయగడ పాసింజర్ రైలు లోకో పైలట్ మృతదేహంతోపాటు మరో ఇద్దరి మృత దేహాలకు బయటకు తీశారు. సంఘటనా స్థలంలో 11 మంది మృతి చెందగా, మరో ఇద్దరు ఆస్పత్రిలో మరణించారు. మృతుల్లో విజయనగరం జిల్లావాసులే ఎక్కువ మంది ఉన్నారు. పలాసరైలు గార్డు ఎం.శ్రీనివాసరావు విశాఖ రైల్వే ఆస్పత్రిలో మఅతి చెందగా, టెక్కలి సుగుణమ్మ విజయనగరం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. మృతదేహాలను విజయనగరం సర్వజన ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. క్షతగాతులకు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నారు.

### ఇనుప చట్రాల మధ్య చిక్కుకున్న డ్రైవర్, లోకో పైలట్ మృతదేహాలు

రైలు ప్రమాదంలో బోగీలు ఛిద్రమవ్వడంతో ఇనుప ఛట్రాల మధ్య మృతదేహాలు చిక్కుకుపోయాయి. బోగీల్లో చిక్కుకున్న మృతదేహాలను వెలికి తీయడానికి సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. రాయగడ రైలు అసిస్టెంట్ డ్రైవర్ ఎస్.చిరంజీవి, లోకోపైలట్ సింగంపల్లి మధుసూదనరావు మృతదేహాలు ఇంజన్ల మధ్య చిక్కుకొని నుజ్జునుజ్జు అయ్యాయి. వారి మృతదేహాలను వెలికి తీయడానికి సహాయక బృందాలకు ఎక్కువ సమయం పట్టింది. లోకో పైలట్ శరీరం ఛిద్రం కావడంతో మాంసపు ముద్దలు బయటకు తీశారు. వీటిని గుర్తు పట్టేందుకు వీలులేని పరిస్థితి ఉంది.

### ఆటో సిగల్ సిస్టంలో లోపం!

గతంలో రైలు కథలాలంటే స్టేషన్ నుంచి క్లియరెన్స్ వచ్చాకే రైలుకు గ్రీన్ సిగల్ ఇచ్చేవారు. ఒకవేళ దాని ముందు మరో రైలు వెళితే, అది తరువాత స్టేషన్ చేరుకున్నాక ఈ రైలుకు గ్రీన్ సిగల్ ఇచ్చి వదిలే వారు. కానీ, ఆటో మోడ్ సిగల్ వచ్చాక, ఒకే లైనుపై రెండు రైళ్లను ఐదు నిముషాలు వ్యవధిలోనే గ్రీన్ సిగల్ ఇచ్చి వదులుతున్నారు. పలాస రైలుకు సిగల్ లోపం వలనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. కానీ, ఒఆర్ కేబుల్ కట్ అవడం వలన రైలు ఆగిపోయిందని కొందరూ చెబుతున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు విషయం తెలియనుంది

### సిగల్ వ్యవస్థ సరిగా లేకే ప్రమాదం

బాధిత ప్రయాణికుల కథనం ప్రకారం... పలాస పాసింజర్ రైలు కంటకాపల్లి స్టేషన్ దాటిన వెంటనే అలమండ స్టేషన్ నుంచి రావాల్సిన గ్రీన్ సిగల్ బదులు పసుపు సిగల్ రావడంతో పలాస రైలు వేగం తగ్గించుకుని నెమ్మదిగా వెళ్తోంది. ఆ వెనుక వస్తున్న రాయగడ రైలుకు కంటకాపల్లిలో గ్రీన్ సిగల్ రావడంతో అది యథావిధిగా వేగంతో అదే లైను గుండా వెళ్లడంతో ముందున్న పలాస రైలును బలంగా ఢకొౌరెది. కానీ, అధికారులు మాత్రం... ఓవర్ హెడ్ వైర్ తెగిపోవడంతో పలాస పాసింజర్‌కు సిగల్ లేక ఆగిపోయిందని, దీనివల్లే వెనుక వస్తున్న రాయగడ రైలు ఢ కొట్టిందని చెప్తున్నారు. పూర్తి విచారణ జరిపితే తప్ప కారణం చెప్పలేమని రైల్వే ఉన్నతాధికారులు అంటున్నారు.

### స్థానికుల చొరవతో తగ్గిన ప్రాణ నష్టం

రైలు ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో భారీ శబ్దం రావడంతో సమీప గ్రామాలైన అలమండ, కుద్దుపాలెం, నారాయణపురం, భీమాలి గ్రామాల ప్రజలు, యువకులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులను రక్షించారు. సంఘటనా స్థలం నుంచి క్షతగాత్రులను బయటకు తీశారు. సుమారు కిలోమీటరు వరకూ భుజాలపై మోసుకొని తీసుకెళ్లి అంబులెన్సుల్లో ఎక్కించారు. వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి కొమ్మలు, చెట్లు తొలగించి పోలీసు, రెవెన్యూ, ఇతర సహాయక బలగాలకు సహకరించారు. ఈ నేపథ్యంలోనే కొంతమంది ప్రాణపాయం నుంచి బయటపడ్డారని బాధితులు చెబుతున్నారు. మరోవైపు మహిళలు తాగునీరు, మజ్జిక వంటివి బాధితులకు అందించి సహాయక చర్యలు చేపట్టారు.

### 19 గంటల్లో ట్రాక్ పునరుద్ధరణ

వాల్తేరు డివిజన్ మెయిన్ లైన్‌లోని కంటకాపల్లి - అలమండ మధ్య ఆదివారం జరిగిన రైలు ప్రమాదంలో దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌ను 19 గంటల్లోనే అధికారులు పునరుద్ధరించారు. ప్రమాదం జరిగిన అరగంటలోనే సంఘటనా స్థలానికి చేరుకున్న డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. అడ్మినిస్ట్రేషన్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్‌ఫోర్స్ బృందాలు, రెస్క్యూ అంబులెన్స్‌లు, యాక్సిడెంట్ రిలీఫ్ రైళ్లును, వైద్య బృందాలను సంఘటనా స్థలానికి తరలించారు. ట్రాక్ పునరుద్ధరణ పనుల్లో భాగంగా దెబ్బతిన్న కోచ్‌లను తొలగించారు. పునరుద్ధరణ చర్యలను ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ మనోజ్ శర్మ, సీనియర్ అధికారులు పర్యవేక్షించారు. మెయిన్‌లైన్‌లో రైలు సేవల పునరుద్ధరణ కోసం వెయ్యి మందికి పైగా కార్మికులు, సిబ్బంది, వివిధ విభాగాలకు చెందిన సూపర్‌వైజర్లు కృషి చేశారు. అధునాత క్రేన్‌లను, యంత్రాలను ఉపయోగించారు. సోమవారం ఉదయం 11.45కి ట్రాక్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను రైల్వే ఇంజినీరింగ్ అధికారులు ఇవ్వడంతో మధ్యాహ్నం 2:23 గంటలకు డౌన్‌లైన్‌లో గూడ్స్ రైలును, 2:36 గంటలకు అప్‌లైన్‌లో భువనేశ్వర్ - బెంగళూరు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌ను నడిపారు. ప్రమాదం కారణంగా 47 రైళ్లు రద్దయ్యాయి. 24 రైళ్లు దారి మళ్లించబడ్డాయి. ఎనిమిది రైళ్లు షార్ట్ టెర్మినేట్ చేయబడ్డాయి. ఎనిమిది రైళ్లను రీషెడ్యూల్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్‌పి ఆదేశాలతో జిల్లాలోని పోలీసు, రెవెన్యూ యంత్రాంగాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. ఒడిశా నుంచి నాలుగు డిజాస్టర్ బృందాలు చేరుకోగా, 85 మంది ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది, 123 మంది ఎస్‌సిఆర్ ఎఫ్ సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గన్నారు. విశాఖ, విజయనగరం వైద్య బృందాలు బాధితులకు చికిత్స అందించాయి. సహాయక చర్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర అశోక పర్యవేక్షించారు. పెద్ద ఎత్తున పోలీసులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

### బాధితులకు ప్రభుత్వం ఆదుకుంటుంది
### డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

ఘటనా స్థలంలో సహాయక చర్యలను డిప్యూటీ సిఎం బూడి ముత్యాలునాయుడు పరిశీలించారు. ప్రమాద బాధితులకు ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో హుటాహుటిన సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే కదుబండి శ్రీనివాసరావు ఉన్నారు.

### విజయవాడ రైల్వే డివిజన్‌లో హెల్ప్‌లైన్స్ ఏర్పాటు

విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోనూ అధికారులు హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. అనకాపల్లిబీ 08924-221698, తుని, 08854-252172, సామర్లకోట 0884-2327010, కాకినాడ టౌన్ 0884-2374227, రాజమండ్రి 0883-2420541, నిడదవోలు 0881-3223325, ఏలూరు 0881-2232267, భీమవరం టౌన్ 0881-6230098, విజయవాడ 0866-2576924, తెనాలి 0864-4227600, ఒంగోలు 08592 -2280308, నెల్లూరు 0861-2342028, గూడూరు 9494178434 నెంబర్లను రైల్వే శాఖ కేటాయించింది. ప్రయాణికులకు సంబంధించిన సమాచారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించాలని సూచించింది.

# కాంగ్రెస్ గెలిస్తే...దళారుల రాజ్యం

(మొదటిపేజీ తరువాయి)



చేస్తున్నామని విపక్ష నేతలు అంటున్నారు. రెండు దఫాల్లో రూ.37వేల కోట్లు రుణమాఫీ చేశామన్నారు. ఎస్సీలను బాగు చేసేందుకే దళితబంధు తీసుకొచ్చాం. తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా రాష్ట్రంలో ప్రతిఒక్కరూ కలిసి ముందుకెళ్లాలి. అభివృద్ధే మన లక్ష్యం కావాలి.. మరింత ప్రగతి సాధించాలని కేసీఆర్ తెలిపారు. ఇవాళ తెలంగాణలో మిషన్ కాకతీయ కింద చెరువులను బాగు చేసుకున్నాం అని కేసీఆర్ తెలిపారు. వాగుల మీద చెక్ డ్యాంలు కట్టుకున్నాం. ప్రాజెక్టుల ద్వారా నీళ్లు తెచ్చుకుంటున్నాం. 100 ఏండ్ల కింద నిజాం రాజు నిజాం సాగర్ కట్టారు. సమైక్య పాలకుల రాజ్యంలో నిజాంసాగర్ ఎండిపోయింది. మన బాధలు ప్రపంచానికి తెలియాలని ఎండిపోయిన నిజాం సాగర్‌లోనే తెలంగాణ ఉద్యమం మీటింగ్ పెట్టుకున్నామని కేసీఆర్ గుర్తు చేశారు. ఒక దాని తర్వాత ఒక సమస్యను పరిష్కారం చేసుకుంటూ వచ్చామని కేసీఆర్ స్పష్టం చేశారు. జుక్కల్‌లో మంచినీళ్ల బాధలు చూశాం. కానీ ఇవాళ మిషన్ భగీరథతో మంచినీళ్లు ఇస్తున్నామన్నారు. మాజీ టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రస్తుత టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిలు రైతుబంధు దుబారా అంటున్నారని మండిపడ్డారు. రైతుబంధు అనే పదాన్ని పుట్టించిందే బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. రైతుబీమా, రుణమాఫీ వంటి వాటితో రైతులకు ఊరట ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను ఓటు బ్యాంకులుగా వాడుకుందని ఆరోపించారు. కానీ మనం దళిత బంధుతో క్రమంగా అండగా నిలబడుతున్నామన్నారు. లంబాడీలను, ఆదివాసీలను గౌరవించే ఉద్దేశ్యంతో తండాలను గ్రామపంచాయతీలుగా చేశామన్నారు. గతంలో ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోనే ఉండేవారని, కానీ ఇక్కడి ఎమ్మెల్యే షిండే మాత్రం నెలకు 25 రోజులు నియోజకవర్గంలోనే ఉంటున్నారన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ తెలంగాణ బాధను పట్టించుకున్నది లేదన్నారు. తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగంతో రాష్ట్రం అభివృద్ధి చెందిందా? లేదా? చూడవచ్చునన్నారు. పదేళ్ల క్రితమే పుట్టిన మన తెలంగాణ ఎన్నో రాష్ట్రాలను దాటి వీటిలో ముందు ఉన్నదన్నారు. దేశంలోనే తలసరి ఆదాయంలో మనం మొదటి స్థానంలో ఉన్నామని చెప్పారు. అలాగే విద్యుత్ ఇరవై నాలుగు గంటలు ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే కనుక దళారుల రాజ్యం వస్తుందన్నారు. తెలంగాణలో కేసీఆర్ ఉన్నంత వరకు సెక్యులర్‌గానే ఉంటుందన్నారు. ఎన్నికల్లో చాలా ఆలోచించి తెలంగాణ ప్రజలు ఓటు వేయాలని జుక్కల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ కోరారు. ఎవరో చెప్పారని ఆగమాగం కాకుండా సొంత విచక్షణతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఓటు ఒక బ్రహ్మాస్త్రం అని దాన్ని సరైన పద్ధతుల్లోనే వాడితేనే మన తలరాత మారుతది అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు.

### ఆలోచించి..ఓటు వేయండి

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు.. ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఎలా ఉందో చూడండి.. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం.. అంటూ బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు ఏవేవో చెబుతారు.. వాటిని చూసి ఆగం కావొద్దు.. ఆలోచించి ఓటెయ్యండి.. అటూ కేసీఆర్ పిలుపునిచ్చారు. కామారెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడిన సీఎం కేసీఆర్.. కాంగ్రెస్ పై ఫైర్ అయ్యారు. కర్నాటక, మహారాష్ట్రలో రైతుల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవాలి.. కర్నాటకలో రోజుకి 8-10 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. కర్నాటకలో 5 గంటల కరెంట్ మాత్రమే వస్తుంది.. కరెంట్ తిప్పలతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉందంటూ కేసీఆర్ పేర్కొన్నారు. 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అని.. తెలంగాణకు డీకే వచ్చి కర్నాటకలో 5 గంటల కరెంట్ ఇస్తున్నాం అంటున్నారంటూ వివరించారు. కాంగ్రెస్ నేతలు రైతు బంధు దుబారా అంటున్నారు.. రైతు బంధు పదాన్ని పుట్టించిందే బీఆర్ఎస్ అంటూ కేసీఆర్ పేర్కొన్నారు.రెండు దఫాలుగా రుణమాఫీ చేసుకున్నాం.. కాంగ్రెస్ ఉచిత హామీలు ఇస్తుందే తప్ప, అమలు చేయదు.. అంటూ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ రాజ్యంలో ఎమ్మెల్యేలు కరెంట్, నీళ్ల బాధలు పట్టించుకున్నారా..? తలసరి ఆదాయం ఎంత..? విద్యుత్ వినియోగం ఎంత? తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్.. తక్కువ వయసున్న రాష్ట్రం తెలంగాణ.. కర్ణాటక ఎప్పటినుంచో ఉంది.. అయినా అక్కడి పరిస్థితులను గమనించాలంటూ పేర్కొన్నారు. తెలంగాణకి ముందు తలసరి విద్యుత్ 1100ల యూనిట్లు..తెలంగాణ వచ్చాక తలసరి విద్యుత్ 2200ల యూనిట్లు.. ఎక్కడ లేని కరెంట్ ఇక్కడ మాత్రమే ఉంది.. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ కాటగలుస్తది.. కాంగ్రెస్ గెలిస్తే దళారుల రాజ్యమే వస్తుందంటూ కేసీఆర్ పేర్కొన్నారు.ఓటు వేసే మందు ఆలోచించి ఓటు వేయ్యాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఏవేవో హామీలను పట్టించుకోవద్దని.. అవన్నీ అమలుకావంటూ కేసీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో రైతు బంధు దుబారా అంటున్న వారికి బుద్ది చెప్పాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఫిర్యాదుతో రైతు బంధు ఆగింది.. ఎన్నికలు అయ్యాక అకౌంట్ల లో వేస్తామన్నారు. లెండి ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని.. ఈ ప్రాంతంలోని పంటలన్నింటికి సాగునీరు అందిస్తామని కేసీఆర్ హామీనిచ్చారు.

## వేగం సరే.... ప్రాణాలు సంగతేంటీ...

విజయనగరం కంకటాపల్లి, ఒడిశాలోని బాలాసోర్ లో జరిగిన రెండు ప్రమాదాలూ దాదాపు ఒకేలా ఉన్నాయి. మరి బాలాసోర్ ఘటన తర్వాత రైల్వే అధికారులు ఏం చేసినట్లు? రైల్వేల్లోని లోపాలను ఎందుకుసరి చేయలేకపోతున్నారు? రాన్రానూ రైళ్ల వేగం పెంచాలని కేంద్రం ప్రయత్నిస్తోంది.. మరి ప్రయాణికుల భద్రత మాటేంటి? ప్రయాణికుల ప్రాణాలను గాలికి వదిలేస్తారా?విజయనగరం వద్ద జరిగిన ప్రమాదానికి కారణాలపై రకరకాల విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన ప్రమాదానికి ప్రస్తుతం జరిగిన యాక్సిడెంట్‌కు దగ్గర పోలిక ఉందని మాత్రం నిపుణులు చెబుతున్నారు. విశాఖ నుంచిబయల్దేరిన పలాస పాసింజర్ రైలు కంటకాపల్లి నుంచి బయల్దేరిన పావుగంటకే ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన మార్గంలో మూడు లైన్లు ఉన్నాయి. అందులో మధ్యలైన్‌లో పలాస పాసింజర్ ట్రైన్‌నునిలిపారు. అదే లైన్‌లో వచ్చిన రాయగడ పాసింజర్ పలాస వెళ్లే ట్రైన్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంతో పలాస పాసింజర్ బోగీలు ఎగిరిపడి పక్కనే ఉన్న గూడ్స్ ట్రైన్‌పై పడ్డాయి. గూడ్స్‌కు చెందినమరికొన్ని బోగీలు కూడా ఎగిరి పడ్డాయి. మొత్తంగా ఏడు బోగీలు నుజ్జునుజ్జు అయిపోయాయి. అయితే అధికారుల అనుమతితో మధ్య లైన్‌లోని పలాస పాసింజర్‌ను ఆపు చేశారు. మరి అదే మార్గంలో వేరేరైలుకు ఎలా అనుమతి ఇచ్చారనేది ఇప్పుడు వినిపిస్తున్న ప్రశ్న. ఇది మానవ తప్పిదమా లేకుంటే సాంకేతిక లోపమా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. ప్రమాదం జరిగిన టైంలో విద్యుత్ ప్రసారానికిఅంతరాయం ఏర్పడిందని చెబుతున్నారు. మరి ఆ సమాచారాన్ని కూడా వెనుక నుంచి వస్తున్న ట్రైన్‌కు ఇవ్వాలని అది కూడా ఇక్కడ జరగలేదు. అసలు పలాస పాసింజర్ రైలును ఎందుకు మధ్య లైన్‌లోనిలిపారనే అనుమానం వస్తోంది. సాంకేతిక కారణాలతో నిలిపారా లేకుంటే ముందు స్టేషన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గత జూన్‌లో ఒడిశాలోని బాలాసోర్‌లో కూడాఇలాంటి అత్యంత విషాదకర ఘటన జరిగింది. సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం కారణంగా ప్రమాదం జరిగింది. స్టేషన్ వద్ద సిగ్నలింగ్ సర్క్యూట్, ఎలక్ట్రిక్ లిఫ్టింగ్ బారియర్ లోపాలు కారణంగా ప్రమాదం జరిగింది.సాంకేతికతలో లోపాల కారణంగా రాంగ్ లైన్‌లో గ్రీన్ సిగ్నల్ పడిందని, ఫలితంగా ఆగి ఉన్న గూడ్స్ రైలు, మరో రైలు ఢీకొట్టింది. చైనా లాంటి దేశాలు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే రైళ్లనునడుపుతున్నాయి. మన దేశంలో మాత్రం రైళ్ల వేగం గంటకు యావరేజ్‌గా 100 కిలోమీటర్లు కూడా లేదు. కొత్తగా వచ్చిన వందే భారత్‌ల సగటు వేగం కూడా 95కిలోమీటర్లే. దానికే మనం వేగవంతమైనరైళ్లను నడిపేస్తున్నామని కేంద్ర రైల్వే శాఖ గొప్పగా చెప్పుకుంటోంది. కానీ వరుస ప్రమాదాలు.. మన రైల్వే వ్యవస్థను ప్రశ్నిస్తున్నాయి. ప్రపంచ దేశాలు. భారత రైల్వే వ్యవస్థ.. ప్రమాదాల మయం అనిఅనుకునేలా చేస్తున్నాయి. ఆదివారం రాత్రి 7.10 సమయంలో విశాఖ నుంచి పలాస వెళ్తున్న ప్రత్యేక ప్యాసింజర్ రైలు కొత్తవలస మండలం అలమండ-కంటకాపల్లి వద్ద సిగ్నల్ కోసం పట్టాలపై ఆగి ఉంది.అదే సమయంలో దాని వెనకాలే వస్తున్న విశాఖ-రాయగడ రైలు.. ముందు ఆగివున్న ప్యాసింజర్ రైలును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆ తర్వాత విద్యుత్ వైర్లు తెగిపోయాయి.ఒడిశా.. బాలేశ్వర్ప్రమాదం జరిగిన 5 నెలల్లోనే మరో ప్రమాదం జరిగింది. మరి బాలేశ్వర్ నుంచి రైల్వే అధికారులు గుణపాఠాలు నేర్చుకోలేదా?జూన్, 2023లో ఒడిశా? బాలాసోర్ జిల్లాలోని బహనాగా స్టేషన్సమీపంలో రాత్రి 7 గంటల సమయంలో రైలు ప్రమాదం జరిగింది. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఆగివున్న గూడ్స్ రైలును బలంగా ఢీకొట్టింది. కోరమండల్ రైలు బోగీలు పట్టాలు తప్పిన తర్వాత.. ఆ బోగీలను..యశ్వంత్‌పూర్- హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. ఆ మూడు రైళ్ల ప్రమాదంలో 17 బోగీలు పట్టాలు తప్పగా.. 275 మంది చనిపోయారు. బాలాసోర్‌లో సిగ్నలింగ్ లోపంలో కోల్‌కతా- చెన్నై కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైలు ఢీకొన్నాయి. ఈ ఘోర ప్రమాదంలో 293 మంది మరణించగా, సుమారు 1,000 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదంలో మృతి చెందిన వారిలో నలభై ఒక్క మంది ప్రయాణికులను ఇంకా గుర్తించలేదు. గత రెండు దశాబ్దాలలో భారతదేశంలో జరిగిన అత్యంత ఘోరమైన రైలు ప్రమాదాల్లో ఇది ఒడిశా ప్రమాదం ఒకటి.ఈ ప్రమాదంలో కుట్ర కోణం ఉందని అనుమానించిన కేంద్రం... సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. జులై ప్రారంభంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ప్రమాదానికి సంబంధించి ముగ్గురు రైల్వే ఉద్యోగులుఅరుణ్ కుమార్ మహంత, మహమ్మద్ అమీర్ ఖాన్, పప్పు కుమార్‌ను అరెస్టు చేసింది. హత్య, సాక్ష్యాలను ధ్వంసం చేయడం, కుట్ర పూరిత హత్యా నేర అభియోగాలు వారిపై మోపారు. జూలై 15నరిమాండ్ కాలం ముగిసిన తర్వాత నిందితులు ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.ఎప్పుడో బ్రిటీష్ వాళ్లు వేసిన పట్టాల్లో ఇప్పటికీ చాలా వాటిని ఉపయోగిస్తుండటం మన రైల్వే వ్యవస్థలో పెద్ద లోపం.సిగ్నలింగ్ వ్యవస్థల్ని సక్రమంగా నిర్వహించలేకపోవడం మరో లోపం. కవచ్ లాంటి టెక్నాలజీని ఇప్పటికీ అంతటా ఏర్పాటు చేయలేకపోవడం మరో సమస్య. ఇలా ఎన్నో సమస్యలు, లోపాలను పెట్టుకున్నభారతీయ రైల్వే.. రైళ్లలో ప్రయాణాల్ని ప్రశ్నార్థకం చేస్తోంది.

### అక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో
## ఎమ్మెల్యే కవిత కీలకోపన్యానం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



ఇంగ్లాండ్ లోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అక్స్ ఫర్డ్ యూనివర్సిటీ ఆహ్వానం తెలంగాణ మోడల్ పై కీలకోపన్యాసం చేయడానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత "ఎక్స్ ప్లోరింగ్ ఇన్ క్లూసివ్ డెవలప్మెంట్ : ద తెలంగాణ మోడల్" అనే అంశంపై సోమవారం ఆమె కీలకోపన్యాసం చేసారు. సీఎం కేసీఆర్ దూరదృష్టి, బహుళార్థ ప్రయోజనాల పథకాల రూపకల్పన పై అంతర్జాతీయ వేదికపై కవిత వివరించారు. తెలంగాణలో వ్యవసాయం, విద్యుత్తు, తాగునీరు, విద్య, వైద్యం, పరిశ్రమలు, ఐటీ తదితర అంశాలపై కవిత ప్రజెంటేషన్ ఇచ్చారు. వైద్య, విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిపై కూడా యూనివర్సిటీలో కల్వకుంట్ల కవిత ప్రసంగించనున్నారు. హైదరాబాద్ పట్టణ అభివృద్ధి, భద్రత, మౌలిక సదుపాయాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# మున్నూరు కాపుల అండ మరువలేనిది

### కాపులను అన్ని రంగాల్లో ముందుంచాను ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

జగిత్యాల - ప్రభాత సూర్యుడు



రాజకీయ జీవితంలో మున్నూరు కాపులు అందించిన అండదండలు మరువలేనివని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ ఆధ్వర్యంలోజగిత్యాల పట్టణ మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమ్మేళనానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో రాజకీయాల్లోకి వచ్చినప్పుడు బీఆర్ఎస్ లో జగిత్యాలలో పిడికెడు మంది నాయకులు లేరని, ఆ సమయంలో మున్నూరుకాపులు తన వెంటఉండి నడిచారని, 2014 లో ఎమ్మెల్యేగా ఓడినప్పటికీ చాలా బూత్‌లలో అత్యధిక మెజార్టీ ఇచ్చారని, మున్నూరు కాపులు ఎక్కువగా ఉండే బూతులలో మెజార్టీ రావడంతో కాంగ్రెస్ నాయకులేఅవాక్కయ్యారని, 218 బూత్ నంబరులో 95శాతం ఓట్లు తనకు పోలవ్వడంతో కాంగ్రెస్ నాయకుడు జీవన్‌రెడ్డే పరేషాన్ అయ్యాడన్నారు. 2018 లో ఎమ్మెల్యేగా పోటీ చేయగా, నియోజకవర్గం మొత్తంలో కాపులు నా వెన్నంటి ఉండి ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. వెన్నంటి ఉన్న కాపులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చానన్నారు. దావవసంతను జడ్పీటీసీగా గెలిపించి జడ్పీ చైర్ పర్సన్ ను చేశామని, ఇలా ఎంతో మంది కాపు బిడ్డలకు తగిన విధంగా న్యాయం చేశామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు పథకంలో కాపులేఎక్కువ శాతం లబ్దిపొందుతున్నారన్నారు. 2014,2018లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చానన్నారు. వంద పడకల మాతా శిశు ఆసుపత్రి, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశానన్నారు. మెడికల్‌కళాశాల స్థలం గురించి ఎంతో మంది రాజకీయం చేసి మోకాలడ్డే ప్రయత్నం చేశారన్నారు. ఎక్కడెక్కడి నుంచో వైద్యం కోసం వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఎస్సారెస్పీ భూముల్లోకళాశాలను ఏర్పాటు చేశామన్నారు. ఆగ్రోస్ స్థలంలో కాంగ్రెస్ నాయకులు మల్టీప్లెక్స్‌లు కట్టేందుకు ప్రయత్నాలు చేశారని కాని ప్రజావసరాల కోసం నేను ఈ భూముల్లో మెడికల్ కళాశాలను నిర్మించానన్నారు. కమిట్‌మెంట్ అంటే ఇదీ అన్నారు. జిల్లా కేంద్రం అయినందున విద్యార్థులకు వసతి సౌకర్యం, కమ్యూనిటీ భవనాల కోసం స్థలాల సేకరణకు ప్రయత్నిస్తుంటే కొందరు నాయకులు గ్రామ ప్రజలను రెచ్చగొడుతున్నారని, కమ్యూనిటీ భవనాలకు, విద్యార్థుల వసతికి భూములు వద్దని సదరు నాయకుడు చెప్పాలని డిమాండ్ చేశారు. నియో జకర్గంలో 40 గ్రామాల్లో రూ.1.40 కోట్లతో కమ్యునిటీభవనాలు మంజూరు చేశానన్నారు. నియోజకవర్గ ప్రజలే నా వారసులని, అహర్నిషలు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే తనకు మరో సారి అవకాశం ఇవ్వాలన్నారు. 2014,2018లో నా వెంటఉన్నరు...2023లో కూడా వెన్నంటి ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పథకాలతో మున్నూరు కాపులకే ఎక్కువ లబ్దిజడ్పీ చేర్‌పర్సన్ దావ వసంత. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, 24 గంటల నిరంతర విద్యుత్ వంటి పథకాలతో మున్నూరుకాపులే ఎక్కువగా లబ్ది పొందుతున్నారని జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. తెలంగాణ రాక పూర్వం సాగు నీరు లేక, కరంటు రాక పంట భూములన్నీ పడావులుగా మారాయని, కాపుల ఇండ్లకుపిల్లనిచ్చేందుకు వెనుకాడేవారని, కాని 2014 తర్వాత సీన్ మొత్తం మారిందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో భారీ నీటి ప్రాజెక్టులు నిర్మించి, చెరువులు తవ్వించడంతో చెరువులు, బావుల్లో నీరు పుష్కలంగా చేరిందని, వ్యవసాయానికి నిరంతరంగా 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండటం, పంట సాయం కింద ఎకరాకు రూ. 10 వేలు ఇస్తుండటంతో నేడు ప్రతీ ఎకరా పచ్చని పంట పొలాలతోకళకళలాడుతుందన్నారు.

**బీఆర్ఎస్ కే ఓటేస్తామని తీర్మాణం**

జిల్లా కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించిన మున్నూరు కాపులు అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డా.సంజయ్‌కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని తీర్మాణం చేశారు.

### నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ తేది నుండి నామినేషన్ల స్వీకరణకు
# అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి

### -ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్

నాగర్ కర్నూల్ - ప్రభాత సూర్యుడు



నాగర్ కర్నూలు జిల్లా నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ తేది నుండి నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం న్యూఢిల్లీ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ పై దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం. జరుగుతుందని, అదేరోజు నుండి అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుంది కాబట్టి అందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 100 మీటర్ల హద్దులు ఏర్పాటు చేసుకోవడం, అవసరమైన పోలీస్ బందోబస్తు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలన్నారు. ఆన్లైన్ సువిధా యాప్ ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు తగిన సాంకేతిక పరిజ్ఞానం, సహకారం అందించే విధంగా చూసు కోవాలన్నారు. సరైన సమయాన్ని సూచించే ఒక గోడ గడియారం పెట్టుకోవాలని తెలిపారు. అభ్యర్థుల పై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలు ఏమైనా ఉంటే వాటిని కే.వై.సి. యాప్ లో అప్లోడ్ చేయాలని తద్వారా ప్రజలందరూ తెలుసుకునే విధంగా యాప్ ను రూపొందించటం జరిగిందన్నారు. అభ్యర్థులకు ఎన్నికల ప్రచార వ్యయం, నిర్వహణకు సంబంధించిన ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ తెరిపించాలని సూచించారు. నూతన ఓటర్లు గా పేర్లు నమోదు చేసుకోడానికి అక్టోబర్ 31 చివరి తేదీ అని వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ఓటరు జాబితాలో పేరు చేర్చడమె కాకుండా ఎపిక్ కార్డులు ముద్రించి పంపించాలని తెలియజేశారు. నవంబర్ 10 తర్వాత ఓటరు స్లిప్పులు ఓటర్లకు అందించేవిధంగా కార్యాచరణ చేసుకోవాలి. నామినేషన్ల ఉపసంహారణ తర్వాత పోస్టల్ బ్యాలెట్ లు, బ్రెయిలీ లిపి బ్యాలెట్ లు అవసరమైన మేరకు ముద్రించి ఎనికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ లు ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటు తీసుకొని వేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హోమ్ ఓటింగ్ కు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సీజర్ కమిటీకి సంబంధించి ప్రజల నుండి ఎక్కువ ఫిర్యాదులు రాకుండా పారదర్శకతతో పట్టుకున్న నిధులు ఆభరణాలు సీజ్ చేయాలని తెలిపారు. ఎన్నికల్లో ప్రలోభాలు పెట్టేందుకు తరలించే నిధులు ఎక్కడ దొరికిన సీజ్ పకడ్బందిగా సీజ్ చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నాగర్ కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు వస్తె 24 గంటల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉత్పన్నమైన నిమిషాల వ్యవధిలో చేరుకొని పరిష్కరించే విధంగా సమీకృత కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, నాగర్ కర్నూల్ అచ్చంపేట రిటర్నింగ్ అధికారులు వెంకట్ రెడ్డి, గోపి రామ్, జిల్లా నోడల్ అధికారులు నర్సింగ్ రావు, పత్యా నాయక్, ఉష, ఫయాజుద్దీన్, రమాదేవి,శ్రీనివాస్ బాబు,తదితరులు పాల్గొన్నారు.




### మెదక్ నియోజకవర్గంలో
## బిజెపి జెండా ఎగురవేయాలి

### - ఎమ్మెల్యే రఘునందన్ రావు

మెదక్ -ప్రభాత సూర్యుడు

మెదక్ జిల్లా రామాయంపేటలో మెదక్ నియోజకవర్గ నాలుగు మండలాల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశా న్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దుబ్బాక శాసనస భ్యులు రఘునంద్రావు పాల్గొ న్నారు.ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పి బిజెపి కార్యకర్తలు నాయ కులు కలిసికట్టుగా పనిచేసి మెదక్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరేవేయాలని కార్యకర్తలకు సూచించా రు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రతినిధి నందారెడ్డి, జెడ్పీటిసి పంజా విజయ్ కుమార్, రామాయంపేట మండలం బిజెపి అధ్యక్షులుదయా నరెడ్డి,పట్టణ అధ్యక్షులు శంకర్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జగిత్యాల అభ్యర్థిగా బల్కం మల్లేష్ యాదవ్



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** బీఎస్పీ పార్టీ జగిత్యాల అసెంబ్లీ అభ్యర్థిగా బల్కం మల్లేష్ యాదవ్ ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. సోమవారం హైద్రాబాద్ లో విడుదల చెందిన జాబితాలో బిసి సామాజికవర్గానికి చెందిన బల్కం మల్లేష్ యాదవ్ యాదవ సంఘ జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తూ కుల, సామాజిక అంశాలపై నిరంతర పోరాటాలు చేసిన నేపద్యాన్ని గుర్తించి జగిత్యాల అభ్యర్థిగా ఎంపిక చేసినట్లుతెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ నా అభ్యర్థిత్వానికి కృషిచేసిన జిల్లా ఇంచార్జ్ లు మద్దెల నారాయణ, చిర్ర శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దేవ్సింగ్ రాథోడ్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం:మదన్ మోహన్ రావు

చిన్న శంకరంపేట్ - ప్రభాత సూర్యుడు



మూడవసారి మెదక్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకొని గులాబీ జెండా ఎగరవేస్తామని ఒక ప్రకటనలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మేన్నేని మదన్మోహన్ రావు అన్నారు. సోమవారం హైదరాబాదులోని హరీష్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మెదక్ నియోజకవర్గం లోని పార్టీ స్థితిగతుల గురించి చర్చించి మరోసారి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామనీ మాజీ మహేంద్ర అండ్ మహేంద్ర సంస్థ తెలంగాణ మజ్దూర్ సంఘ (టి యమ్యస్ )అధ్యక్షులు మేన్నేని మదన్మోహన్ రావు మంత్రి కి హామీ ఇచ్చారు.

## బిఆర్ఎస్ పార్టీలో 100 మంది కాంగ్రెస్ బిజెపి నాయకులు భారీ చేరికలు



ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైయాచారం మండలంలోని కుర్మిద్ద గ్రామం నుండి, మంచాల మండలంలోని సల్లిగుట్ట తాండ నుండి, ఇబ్రహీంపట్నం మండలంలోని పోల్కంపల్లి చర్లపటేల్ గూడ గ్రామాల నుండి 100మంది కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి పార్టీలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్ , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు రవీందర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు శ్రీరామరక్షగా ఉంటాం

**- బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి**



యాచారం - ప్రభాత సూర్యుడు : యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన బైండ్ల శ్రీహరి మానవడు కీర్తిశేషులు ప్రవీణ్ (చిన్న) కుమారుడు గత కొన్ని రోజులుగా అపెండెక్స్ నొప్పితో బాధపడుతున్నాడు. అదే గ్రామానికి చెందిన సిద్దేశ్వర పంతులు (నంది గుడి పంతులు) చిన్న కుమారుడు ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. నగరంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆపరేషన్ చేయాలని చెప్పడంతో ఇరువురు కుటుంబ సభ్యులు ఆర్థికంగా వెనుకబడిన వారు. స్థానికుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిల కంటి శేఖర్ రెడ్డి ఆస్పత్రి కి చేరుకొని ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయాన్ని చేసి వారికి మనోధైర్యంగా ఉండాలని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఎల్లవేళలా బిఎన్ఆర్ ట్రస్ట్ శ్రీరామరక్షగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పందిసుధాకర్, వార్డు సభ్యులు మేకం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఆర్.ఎం.పి , పి.ఎం.పి వైద్యుల సమావేశం


ఇబ్రహీం పట్నం - ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని శేరిగుడ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆర్.ఎం.పి పిఎంపి సమావేశానికి ముఖ్య అతిథిగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , .బి.ఆర్.యస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరైనారు. ప్రతి మండల ఆర్.ఎం.పి ,పి.ఎం.పి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు మరియు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ,ప్రభుత్వ ,సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, ఆకర్షితులై ఆసరా పింఛన్లు రైతుబంధు, రైతు బీమా ఉచిత కరెంటు తెలంగాణ ప్రభుత్వం ,ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఆర్.యమ్.పి పి.యమ్.పి వైద్యులందరూ సహకరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోగికార్ జహంగీర్,డా: వెంకటేష్, డా: నర్సింగ్ రావు, డా: అశోక్ ,డాబీ జయప్రకాష్, డా: శంకర్, డా:ఎండి జాంగిర్,డాబీ లింగం తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్న పద్మ రెడ్డి వర్గం: సర్పంచ్ రాజిరెడ్డి

చిన్న శంకరంపేట్ - ప్రభాత సూర్యుడు






అధికార పార్టీలో పది సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉన్నారని ప్రజలు మా ఊరు అభివృద్ధి చూడండి మా ఇల్లు చూడండి అని ప్రశ్నించినందుకు అమాయక ఓటర్ల పై దాడి చేయడం విడ్డూరంగా ఉందని చిన్న శంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా ఆదివారం మెదక్ నియోజకవర్గంలోని నార్సింగి మండలం శివనూర్ తండాలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా ప్రజలు ఎన్ని సంవత్సరాలు పరిపాలించిన అభివృద్ధి శూన్యం అని ప్రశ్నించడంతో కొంతమంది బిఆర్ఎస్ నాయకులతోపాటు పద్మ దేవేందర్ రెడ్డి కుమారుడు పునీత్ రెడ్డి బూతులు తిడుతూ అమాయక ప్రజలపై దాడి చేయడం జీర్ణించుకొలేని విషయమని ఆయన అన్నారు. గతంలో కోనాపూర్ కోపరేటివ్ సొసైటీలో ఎమ్మెల్యే పద్మ భర్త దేవేందర్ రెడ్డి కొన్ని కోట్ల కుంభకోణం చేశారు అది ప్రజలు మర్చి పోలేదని , ప్రస్తుతం ఏడుపాయల గుడి వద్ద 30 రూపాయల కొబ్బరికాయపై ఉంటే 60 రూపాయలు అమ్మి అక్కడ టెండర్లు వేసి దుకాణాలపై దోచుకోవడం దౌర్జన్యం కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఊర్లో మీరు ప్రచారానికి వెళ్ళినప్పుడు నిరసనలు ఎదుర వుతున్నాయి. మీరు 10 సంవత్సరాల పరిపాలనలో అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికేవారు అని ఆయన సవాలు విసిరారు. ప్రతి ఊర్లో ప్రచారంలో సిద్దిపేట నాయకులు రావడం మందు డబ్బులు పంచడం ఎంతవరకు న్యాయం అని ఆయన అన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు అడగడం లాంటి దౌర్జన్యం పై పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్లామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీమాన్ రెడ్డి , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా నరేందర్ , మేడి గణేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డితో హరీశ్‌రావు భేటీ

**- ఓటుకు నోటు కేసు దొంగ చేతిలో కాంగ్రెస్ పార్టీ బందీ: మంత్రి హరీశ్**

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



ఓటుకు నోటు కేసు దొంగ చేతిలో కాంగ్రెస్ పార్టీ బందీ అయిందని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. డబ్బులకు సీట్లు అమ్ముకుంటున్నారని ఆ పార్టీ నేతలే విమర్శిస్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి కొన సాగాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జూబ్లీహిల్స్ మాజీఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డితో మంత్రి హరీశ్‌రావు భేటీ అయ్యారు. ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో ఆయన పార్టీలో చేరడానికి ఓకే చెప్పారు. అనంతరం ఇరువురు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌కొన్ని ముఠాల చేతిలోకి వెళ్లిందని విష్ణు బాధపడ్డారని మంత్రి హరీశ్ రావు చెప్పారు. తెలంగాణ ఉద్యమంతో ఆయనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. తెలంగాణ కోసం నిలబడ్డ ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేవిష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు అంగీకరించారని, ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. విష్ణు, తాను అసెంబ్లీలో కలిసి పనిచేశామన్నారు. తెలంగాణ హక్కుల కోసందివంగత పీజేఆర్ పనిచేశారని చెప్పారు. ఆయన కార్మిక, పేదల నాయకుడని పేర్కొన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ అంటే పీజేఆర్.. పీజేఆర్ అంటే కాంగ్రెస్ అన్నట్లుగా ఉండేదని తెలిపారు. సీఎల్పీ పదవికిపీజేఆర్ వన్నె తెచ్చారని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీలో ఈ పరిస్థితి వస్తదని ఎప్పుడూ అనుకోలేదని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో గాంధీ భవన్‌ను అమ్మే పరిస్థితి ఉందని విమర్శించారు.త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతామన్నారు.రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు టికెట్ల కేటాయింపు వ్యవహారంపై కాంగ్రెస్‌లో చిచ్చు రేపింది. గత కొన్నేండ్లుగా పార్టీకోసం పనిచేస్తున్నప్పటికీ టికెట్లు దక్కకపోవడంతోపలువురు కీలక నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ బీఆర్ఎస్‌లో చేరారు. సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. గత రాత్రి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన విషయం తెలిసిందే.

## ఫోన్ల రికవరీలో టాప్ తెలంగాణ

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు: చోరీకి గురైన ఫోన్లను రికవరీ చెయ్యడంలో దేశంలోనే తెలంగాణ మొట్ట మొదటి స్థానంలో నిలిచింది. సాధారణంగా రద్దీ ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకొని పర్సులు, సెల్ ఫోన్లు కొట్టేస్తూ ఉంటారు దొంగలు. అయితే పోగొట్టుకున్న పర్సులు, డబ్బులు దొరకకపోవచ్చు కానీ సెల్ ఫోన్ మాత్రం అలా కాదు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి అతి తక్కువ సమయంలోనే పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేసి ఎక్కడుందో గుర్తించవచ్చు. అయితే ప్రస్తుతం ఇదే సాంకేతికతను ఉపయోగించి తెలంగాణ పోలీసులు... పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేసి రికార్డ్ సృష్టించారు. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిష్టర్ (అఇఎఖీ) పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న, చోరీకి గురైన సెల్ ఫోన్ల రికవరీలో తెలంగాణ దేశంలోని అన్నీ రాష్ట్రాలను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. సీఈఐఆర్ డేటా ప్రకారం తెలంగాణలో 39 శాతం ఫోన్లను తెలంగాణ పోలీసులు రికవరీ చేశారు. అయితే ఈ రికవరీ ఆపరేషన్ సీఐడీ అడిషనల్ డీజీ మహేష్ భగవత్ నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ అంజన్ కుమార్ యాదవ్ పోలీస్ బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు. మొత్తం 190 రోజుల్లో 10,018 స్మార్ట్ ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. వీటిలో చివరి 14 రోజుల్లో 1000 స్మార్ట్ ఫోన్లను యజమానులకు అందచేశారు.తెలంగాణ తరువాత 36 శాతం రికవరీతో కర్ణాటక రెండో స్థానంలో నిలిచింది. ఆ తరువాత 30% రికవరీతో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. కాగా 2023 ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు దాదాపు 86,395 స్మార్ట్ ఫోన్లను పోలీసులు బ్లాక్ చేయగా, అందులో 25,598 ఫోన్లకు ట్రేసబిలిటీ నివేదికలు అందినట్లు, 10,018 ఫోన్లను అన్ బ్లాక్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మొబైల్ ఫోన్ దొంగతనం, నకిలీ మొబైల్ పరికరాలకు చెక్ పెట్టేందుకు డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ (డీఓటీ) సీఈఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్ 17న దేశవ్యాప్తంగా ఈ పోర్టల్ ప్రారంభం అయింది. ఇది తెలంగాణలో ఉన్న అన్నీ పోలీస్ స్టేషన్ లో అందుబాటులో ఉంటుంది.

## బీఆర్ఎస్ లో చేరికలు

మేడ్చల్ - ప్రభాత సూర్యుడు: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 130డివిజన్ పరిదిలోని భీమా గార్డెన్లో లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ప్రభుత్వ విప్,ఎంఎల్ సి శంభీపూర్ రాజు,ఎంఎల్ఎ వివేకానంద ఆద్వర్యంలో బిజెపిపార్టీకి చెందిన 100మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రానున్న ఎలక్షన్ లో ప్రజల్లోకి బిఆర్ఎస్ పార్టీని తీసుకెళ్లే విషయం పై చేసిన ఎంఎల్ సి,ఎంఎల్ఎ ముఖ్య నాయకులకు దిశ నిర్దేశం చేసారు. ప్రతి 100మంది ఓటర్లకు ఒక ఇంచార్జ్ నియామకం చేసి 3వ సారిహ్యాట్రిక్ సియంగా కేసిఆర్ ను గెలిపిం చుకుంటామని ఎంఎల్ఎ అన్నారు.రానున్న ఎలక్షన్ లో ప్రతిపక్ష పార్టీల తీరును ప్రజల్లో ఎండగట్టి బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంఎల్ సి శంభీపూర్‌రాజు అన్నారు.కేసిఆర్ ప్రభుత్వం,బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్ర వ్యాప్తంగా 24గంటల కరెంట్, చేతినిండా ప్రతిఒక్కరికి పనిదొరికింది. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తున్న ఈ నియోజకవర్గాన్ని మరింత డెవలప్పేసుకుందామని అన్నారు. నియోజకవర్గంలో 2018 ఎలక్షన్ కంటే అత్యధిక మెజారిటీ సాధించబోతున్నామని జోస్యం చెప్పారు. కుక్కుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురులేదు. ప్రతిపక్షపార్టీల అభ్యర్థులకు డిపాజిట్ గల్లంతయ్యేలా ప్రతి నాయకుడు పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఎంపి ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడి

సిద్దిపేట- ప్రభాత సూర్యుడు

సిద్దిపేట జిల్లా దుబ్బాక టిఆర్ఎస్ అభ్యర్థి మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి జరిగింది. సోమవారం ఉదయం దౌలతాబాద్ మండలం సూరంపల్లి లో అయన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి కత్తితో దాడి చేసాడు. అప్రమత్తమయిన పార్టీ కార్యకర్తలు ఎంపి ప్రభాకర్ రెడ్డిని కారు లో పంపించి వేసారు. తరువాత దాడి చేసిన వ్యక్తిని పట్టుకొని చితకబాది పోలీసులకు అప్పచెప్పారు. పోలీసులు విచారణ చేపట్టారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215